

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం

20 మే 2025 పేజీలు : 08


# ప్రజలకు జవాబుదారీగా ఉందాం







- నిరంతరం ప్రజల మధ్యలోనే ఉందాం
- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధరరెడ్డి
- నెల్లూరు రూరల్ మినీ మహానాడులో
- అభివృద్ధి పనులపై 12 ప్రతిపాదనలు

**నెల్లూరు జిల్లాలో మినీ మహానాడు ఒక పండుగలా సాగింది. ప్రజలకు జవాబుదారీగా ఉందామని, కష్టల్లో ప్రతి కార్యకర్తకు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపాదనలు చేశారు.**

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం లో రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తల శ్రమతోనే టీడీపీ గెలుపు సాధ్యమైందని, చరిత్రలో

-మిగతా 2లో

## ఉదయగిరిలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు కృషి

రైతుబజారు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు కృషి : ఎమ్మెల్యే కాకర్ల




### పండగలా సాగిన

## సర్వేపల్లి మహానాడు

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మహానాడు పండుగలా సాగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి హాజరయ్యారు. సర్వేపల్లి నియోజక వర్గం నలుమూలల నుంచి భారీగా టీడీపీ నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావడంతో వెంకటాచలం మండలం చెముడుగుంటలోని శ్రిడ్స్ కళ్యాణ మండపం ప్రాంగణం జనసంద్రంగా మారిం ది. అనంతరం ముఖ్యఅతిథులు, ముఖ్య నేతలు మాట్లాడారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాతి పదనలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, డాక్టర్ శివప్రసాద్, పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, దావా పెంచలరావు, జెన్ని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

### నూతన బస్ సర్వీస్‌ను స్వయంగా నడిపి

## ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

కందుకూరు పట్టణంలోని ఆర్టీసీ డిపోలో నూతనంగా కందుకూరు నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంనకు బస్ సర్వీస్‌ను సోమవారం సాయంత్రం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా బస్ సర్వీస్ ప్రారంభోత్స వానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆర్టీసీ అధికారులు, తెలుగునాడు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

-మిగతా 2లో

### ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను తిరిగి

# స్వాధీనం చేసుకుంటాం

#### మంత్రి పొంగూరు నారాయణ



నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :

ప్రభుత్వ భూములు ఆక్రమించాలనుకునేవాళ్ళు ఆ ఆలోచన మానుకోవాలని రాష్ట్ర పుర పాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూ రు నారాయణ హెచ్చరించారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటా మన్నారు. ఆ భూములను ప్రజోపయోగకరంగా మారుస్తామని వెల్లడించా రు. సోమవారం సిటీ అభివృద్ధిపై అధికారులు, కాంట్రాక్టర్లు, పార్టీ నేతలు, కోఆర్డినేటర్లతో క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ సమీక్ష సమావే శం నిర్వహించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించాలన్న ఆలోచన మానుకోవాలని హెచ్చరించారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకొని ప్రజావసరాలకు వాటిని వినియోగిస్తామన్నారు. సిటీ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపా రు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి ఎక్కడా ఆగటం లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల ని అధికారులకు, పార్టీ నేతలకు సూచించారు. రాష్ట్రంలో 68 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, వాటికి

-మిగతా 6లో



# పీడిత ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందర్యయ

## వాడవాడల 40వ వర్ధంతి కార్యక్రమాలు - మజ్జిగ చలివేంద్రాలు, అన్నదానం, రక్తదాన కార్యక్రమాలు




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సింహపురి ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్య క్రమాలు వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. సోమవారం నగరంలోని కనకమహాల్ సెంటర్ ప్రాంతంలో ఉన్న సుందరయ్య విగ్రహానికి జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీపీఎం నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. జిల్లాలోని అలగానిపాడు గ్రామంలో జన్మించిన ఆయన మద్రాసు నగరంలో చదువుకుంటున్న సమయంలో వామపక్ష భావాలు కలిగి ఉండటాన్ని గుర్తించిన అమీర్ హైదర్‌ఖాన్ సలహా.. సూచన.. ప్రోత్సాహంతో కమ్యూనిస్టు పార్టీలో చేరారన్నారు. జాతీయోద్యమంలో పాల్గొనడమే కాకుండా అనేక ఉద్యమా లకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. సొంత గ్రామంలోనే వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా ఆ సంఘాన్ని నిర్మించడంలో కీలక భూమికను పోషించారన్నారు. అంతే కాకుండా తెలంగాణా సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి అనేక వేల మందికి భూములు పంపిణీ చేశారన్నారు. అటు వంటి మహనీయుడి ఆశయాలకు అనుగుణంగా, విశాలాంధ్రలో ప్రజారాజ్యం రావాలని ఆశయానికి తాము కట్టుబడి ఉంటామన్నారు. భాషా ప్రయోక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ప్రయత్నాలు చేసిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. అప్పటిలోనే ఆర్‌ఎస్‌ఎస్ వల్ల దేశానికి ప్రమాదం పొంచి ఉందని గుర్తించారన్నారు. నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మైనార్టీల మీద దాడులు, క్రిస్టియన్లపై దాడులకు పాల్పడుతూ మత విభ జన తీసుకు వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. వీటన్నింటికి వ్యతిరేకంగా అప్పటిలోనే పుచ్చలపల్లి సుందరయ్య నిలబడి పనిచేశారని గుర్తు చేశారు. సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ.. పుచ్చలపల్లి సుందరయ్య స్వాతంత్ర సమరయోధులన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణా పోరాట యెధుడన్నారు. దేశ పార్లమెంట్లో మొట్ట మొదటి ప్రతిపక్ష నాయకుడని గుర్తు చేశారు. ఆదర్శానికి ఆయన నిలువె త్తు నిదర్శనమన్నారు. ప్రపంచంలోని కమ్యూనిస్టు నాయకులలో పుచ్చలపల్లి సుందరయ్య ఒకరుగా గుర్తింపు పొందరన్నారు. భూస్వామయ్య కుటుంబంలో జన్మించినప్పటికీ తన ఆస్తినంతటిని పార్టీకి ఇచ్చిన మహనీయుడన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా, నైజాం నవాబులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన మహెూన్నతడన్నారు. సమాజం కోసం తన జీవితాన్ని అర్పించారన్నారు. అటువంటి వ్యక్తి రచించిన వీర తెలంగాణ విప్లవ పోరాటం పుస్తకానికి చైనా దేశంలో సైతం విశేష ఆదరణ లభించిందన్నారు. అలాంటి మహనీయుడి ఆశయాలను నేటితరం యువత ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయ పడ్డారు.

అనంతరం మజ్జిగ చలివేంద్రంను సిపిఎం నెల్లూరు నగర సీనియర్ నాయకులు చంద్రరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు అధ్యక్షత వహించగా.. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, అజయ్ కుమార్, గోగుల శ్రీనివాసులు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వర రావు, కె. పెంచల నరసయ్య, మహిళా సంఘా నాయకులు షేక్ మస్తాన్ బీ, టి. శివకుమారి, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన బస్ సర్వీస్‌ను స్వయంగా నడిపి ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి



(మొదటి పేజీ తరువాయి)

ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రముఖ పుణ్యక్షేత్రమైన భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారి దేవస్థానానికి నడుపుతున్న ఈ నూతన బస్ సర్వీసును ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్టీసీ అధికారులు, కందుకూరు మండలం పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, తెలుగునాడు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు జవాబుదారీగా ఉందాం

(మొదటి పేజీ తరువాయి)

నిలిచిపోయేలా నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు. చంద్రబాబు పాలనలో సింహపురికి మంచిరోజులు వచ్చాయని, రాష్ట్రానికి ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆపద్బాంధవుడిగా మారారన్నారు. అయన పాలనలో అన్ని వ్యవస్థలూ గాడినపడతాయన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉందామని, కష్టం చేసే కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటానన్నారు. నిరంతరం ప్రజల మధ్యలోనే ఉందామన్నారు. అనంతరం చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తులో నెల్లూరు రూరల్‌కు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నాయకత్వంలో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు కృషి

## జల జీవన్ మిషన్ ద్వారా సోమశిల నీటి సాధన
## రైతు బజారు కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు కృషి - ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ కేంద్రంలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని, దీనికి అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కూడా సూచనప్రాయంగా అంగీకరించారని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. జలజీవన్ విషయం ద్వారా ఈ ప్రాంతానికి సోమశిల నీటిని తరలించేందుకు కృషి చేస్తామని, అలాగే ఈ ప్రాంతం లో రైతు బజారు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని తెలిపారు. సోమవారం వింజమూరులోని ఎస్వీ కన్వెన్షన్ హాల్లో తెలుగు దేశం మండల కన్వీనర్ వంగటి రఘునాథరెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి జ్యోతి ప్రజ్వలన గావించారు. నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, 1982 మార్చి 29వ తేదీన ఆరంభమై అనతికాలంలోనే అధికార పీఠాన్ని చేజిక్కించుకుందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు తెలుగుదేశం క్రమశిక్షణ గల పార్టీగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తూ ఉందన్నారు. ప్రస్తుతం కూటమి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని 145 పంచాయతీలలో 80 పంచాయతీల్లో కమిటీల ఏర్పాటు పూర్తయిందని, మిగిలినవి త్వరలో పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కూడా రెవెన్యూ సమస్యలు లేకుండా చూడాలన్నదే తన లక్ష్యమన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం సమస్యలను గుర్తిస్తూ వాటిని పరిష్కరిస్తూ.. వెళ్లడమే తక్షణ కర్తవ్యం అని తెలిపారు. అన్నా క్యాంటీన్ నియోజకవర్గంలో మొట్టమొదటిగా వింజమూరులోనే ఏర్పాటు చేస్తున్నామన్నారు. కామధేను ప్రాజెక్టు అభివృద్ధి కూడా కృషి చేస్తానని తెలిపారు. వింజమూర్‌లో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంత కిడ్నీవ్యాధులకు మరింత మెరుగైన సౌకర్యం కలిగించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రం ద్వారా రోజుకు పది మంది డయాలసిస్ రోగులు డయాలసిస్ చేయించుకోవచ్చన్నారు. అత్యవసర ఇంజక్షన్లను కూడా అందుబాటులో ఉంచామన్నారు. రూ.5 కోట్ల వ్యయంతో ఉదయగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉదయగిరి కోటను చారిత్రక ప్రదేశంగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. ఉపాధి కల్పన అవకాశాలలో భాగంగా మహిళలకు కుట్టుశిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం 8 మండలాల నుండి అత్యధికంగా టీడీపీ తీర్థం తీసుకున్నారు. కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, చల్లా శ్రీనివాసులు, గూడా నరసారెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి, పాముల సుబ్బరాయుడు, పి చంచల్ బాబు యాదవ్, చిరంజీవి రెడ్డి, కాకర్ల వెంకట్, చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, మాలేపాటి చైతన్య, ఎల్‌సి రమణారెడ్డి, సత్యనారాయణ, గంజాం రాఘవేంద్ర, మన్నేటి వెంకట రెడ్డి, రామారావు, ఎంపీపీలు, మాజీ ఎంపీపీలు, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అభిప్రాయాల సేకరణ తప్పనిసరి

- ప్రతి అర్జీని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి
- జిల్లాలో గృహనిర్మాణాల్లో వేగం పెంచాలి
- ఉపాధి హామీ పనులు ముమ్మరంగా చేపట్టాలి
- నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారవేదిక (పీజీఆర్ఎస్) అర్జీల పరిష్కారంపై అర్జీదారుల నుంచి అభిప్రాయాలు తప్పనిసరిగా సేకరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పీజీఆర్ఎస్ అర్జీలు, ఉపాధిహామీ, హౌసింగ్, పీఎం సూర్యఘర్ యోజన పథకం మొదలైన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్‌లో పరిష్కరించిన అర్జీలపై అర్జీదారుల నుంచి సంబంధిత సచివాలయాల సిబ్బంది అభిప్రాయాలు తెలుసుకుని రిపోర్టు అందించాలని, ఈ విషయమై ఎంపీడీవోలు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలన్నారు. అలాగే అర్జీల ఆడిటింగ్‌ను కూడా పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆర్డీవోలను ఆదేశించారు. పీజీఆర్ఎస్ అర్జీల్లో 60శాతం రెవెన్యూ సమస్యలపైనే వస్తున్నాయన్న కలెక్టర్, ప్రతిఅర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఎండార్సుమెంటుతో పాటు తగిన ఆధార పత్రాలను కూడా అప్‌లోడ్ చేయాలన్నారు. ఉపాధిహామీ పనుల వేగం పెంచాలని, ప్రతివారం కనీసం 70శాతం తగ్గకుండా పనులు జరిగేలా ఎంపీడీఓలు, ఏపీవోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చాలా మండలాలు ఉపాధి పనుల కల్పనలో ఇంకా వెనుకబడి వున్నాయని, ఉపాధిపనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శినస్తున్న అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయాన్ని కూడా లబ్ధిదారుల ఖాతాలకు జమచేసిందని, దశలవారీగా నిర్మాణాల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమెనిటీస్ సెక్రటరీలు క్షేత్రస్థాయిలో పర్యటించి అదనపు సాయం జమ అయిన లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్లను త్వరగా పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. పీఎం సూర్యఘర్ యోజన పథకం ఏర్పాటు చేసుకోవడంతో కలిగే లాభాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ సబ్ డివిజన్లవారీగా విద్యుత్ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆధార్‌కార్డులు లేని ఎస్‌టిలకు త్వరగా కార్డులు ఇప్పించేందుకు కృషి చేయాలని ఎంపీడీఓలకు సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో డీఆర్‌వో ఉదయభాస్కర్, జడ్పీ సీఈవో విద్యారమ, హౌసింగ్, డ్వామా పీడీలు వేణుగోపాల్, గంగా భవాని, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకటసుబ్బయ్య, ఐటీడీఏ పీవో మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన

**కావలి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ వారు శ్రీనివాస బృందం, శ్యామలమ్మ బృందంతో వీధి నాటకాలు కావలి లోని బ్రిడ్జి సెంటర్, ఆర్టీసీ బస్టాండ్‌లలో హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీది నాటకం ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది.. ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలసి జీవించాలి, హెచ్ఐవి/ఎయిడ్స్ క్షయవ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి, కండోమ్ యొక్క ఉపయోగం గూర్చి, రక్త దానం, హెచ్ఐవి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి



ప్రజలకు కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, సిబ్బంది, పోలీస్ డిపార్ట్మెంట్, వి తెలుగు ఫౌండేషన్ ఫౌండర్ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ జె.రూత్ బేనోమి, ఏఎన్ఎం అనిత, ఓఆర్‌డబ్ల్యూ హేమలత, ప్రశాంతి, పీర్ ఎడ్యుకేటర్స్ శ్రీరేఖ, మొల్లక్క, లక్ష్మి, నందిని, జిల్లా అధికారులు హెూమ్ గార్డ్ ఖాదర్ వలి, సీపీఎం కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో సుందరయ్య వర్ధంతి వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఉద్యమ నిర్మాత, సిపిఎం పార్టీ మొదటి జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుందరయ్య 40వ వర్ధంతి సభను సిపిఎం సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్ అధ్యక్షతన సోమవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగింది. పుచ్చలపల్లి సుందరయ్య చిత్ర పటానికి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదర్శనేతగా అజాత శత్రువుగా పిలువబడే సుందరయ్య నేటి తరానికి ఎంతో ఆదర్శ ప్రాయుడన్నారు. పార్లమెంటులో ప్రతి పక్షనేతగా మన్ననలు పొందారు. ప్రజాసేవ కోసం తమ జీవితాన్నే త్యాగం చేసిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. విలువలతో కూడిన రాజకీయాలకు తిలోదకాలిస్తున్న భూర్జువ పార్టీలు సుందరయ్య వంటి మహా నేత నిరాడంరతను త్యాగ నీతిని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శి ఎస్కె రహంతుల్లా, సీఐటీయూ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ ఇమామ్ ఖాసీం, అరికట్ల పుల్లయ్య నాయుడు ఐద్వా మండల నాయకురాళ్లు శ్యామలమ్మ, మూలి ప్రమీల, సీనియర్ నాయకులు సూర్యనారాయణ, సిపిఎం సానుభూతిపరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో టీడీపీ సంబరాలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో టీడీపీ సంబరాలు అంబరాన్ని అంటాయి. మర్రిపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరికట్ల జనార్ధన్ నాయుడుకి సముచిత న్యాయం కల్పించిన ఆంధ్ర రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తెలుగుదేశం పార్టీ అధిష్టానమునకు మర్రిపాడు మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు ధన్యవాదములు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఒకే పార్టీలో ఉంటూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్ని అవమానాలు కష్టాలు వచ్చినా ఎదుర్కుంటూ ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలంలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తూ పనిచేసిన మర్రిపాడు మండల టీడీపీ నాయకులు అరికట్ల జనార్ధన్ నాయుడుని తెలుగుదేశం పార్టీ గుర్తించి ఆత్మకూరు మార్కెటింగ్ చైర్మెన్‌గా పదవీ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డికి హైటెక్ సిటీ సృష్టికర్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి మర్రిపాడు మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు ధన్యవాదాలు తెలియజేశారు. దీంతో ఆరికట్ల జనార్ధన్ నాయుడు నివాసం ముందు బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు.

# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

▶ శోకసంద్రంలో తల్లిదండ్రులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం వింజమూరులో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే దుత్తలూరు మండలం భైరవరం గ్రామానికి చెందిన భోగి రెడ్డి చిన్న ఓబుల్ రెడ్డి 23 వింజమూరుకు వస్తుండగా ఓ చిల్లర దుకాణం దగ్గర ఆగి స్తంభానికి చేయి తగలడంతో వెంటనే విద్యుత్ షాక్కు గురై పడిపోయాడు. వెంటనే అతనిని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకురాగా కొన ఊపిరితో ఉన్న అతనిని ప్రభుత్వం వైద్యులు శతవిధాలుగా కాపాడేందుకు ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే గుండె స్పందన లేకపోవడంతో కాపాడలేకపోయారు. మృతుడు నేవీ, బీఎస్ఎఫ్ కోర్స్ నందు తిరుపతి అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. వారి తల్లిదండ్రులకు ఇతను చిన్నవాడు. బిడ్డ మృతి వార్త విని తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు కూడా కంటతడి పెట్టారు.

# ఏరియా వైద్యశాలలో వైద్యం వికటించి మహిళ మృతి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఏరియా వైద్యశాలలో సోమవారం దారుణం చోటు చేసుకుంది. మద్దూరుపాడుకి చెందిన సునీత అనే మహిళ ట్యూబెక్టమి ఆపరేషన్ చేపించుకునేందుకు ప్రభుత్వ ఆసుపత్రికి రాగా డాక్టర్ రజిని వైద్యం చేయగా వైద్యం వికటించి మహిళ చనిపోయింది. విషయం తెలుసుకున్న మహిళ బంధువులు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. గత కొన్ని నెలల ముందు ఒక మగ బిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారు. హాస్పిటల్‌కి వచ్చే సమయంలో చాలా ఆరోగ్యంగానే ఉన్నారని డాక్టర్లు కూడా నిర్ధారించారు. ఇప్పుడు ఈ విధంగా జరగటం ఏమిటి అని గ్రామస్తులు ఆందోళన పడుతున్నారు. ఆపరేషన్ సమయంలో మత్తు ఎక్కువ డోస్ ఇవ్వడం వలన చనిపోయింటుందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మాకు తగిన న్యాయం చేయకపోతే మేము ఆసుపత్రి ముందరే ఆందోళన చేస్తామని డిమాండ్ చేస్తున్నారు. కనీసం ఆ మహిళ చనిపోతే ఒక గంట వరకు తలుపులు వేసుకుని డాక్టర్స్ బయటకు రాలేదని ఎటువంటి సిబ్బందికి ప్రభుత్వ గవర్నమెంటు ఉద్యోగాలు ఎందుకని డిమాండ్ చేశారు.

# జడ్పీటీసీ, ఎంపీపీలను సస్పెండ్ చేయండి

▶ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం జడ్పీటీసీ సభ్యులు తాళ్లూరు స్వరూపరాణ్ణి, దగదర్తి మండలం ఎంపీపీ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తాళ్లూరు ప్రసాద్ నాయక్ నాయుడు, చెన్నూరు ఎంపీటీసీ సభ్యురాలు శ్రీశైలం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కావలిని నియోజకవర్గ వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి లేక వ్రాశారు. త్వరలో పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డ ఎవరినైనా పార్టీ నుంచి సస్పెండ్ చేయడం తప్పదని తెలిపారు.

# అన్నమాచార్య ఆరాధన సమితి అధ్యక్షులు మృతి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య ఆరాధన సమితి అధ్యక్షులు, ప్రముఖ రియల్టర్, కెవి సుధాకర్ రాజు సోమవారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లో మరణించారు. వారి మృతికి కళాకారులందరి తరపున సంతాపం తెలియజేస్తున్నామని దోర్నాల హరిబాబు తెలిపారు.

# గ్రీవెన్స్‌కి కొంతమంది అధికారులే హాజరు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి కొన్ని శాఖల అధికారులు మాత్రమే సోమవారం హాజరయ్యారు. తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి కేవలం 6 శాఖల అధికారులు మాత్రమే హాజరు కావడం జరిగింది. ప్రజలు ఇచ్చిన అర్జీలను అధికారులు తీసుకొని సమాధానం చెప్పారు. తహసిల్దార్ స్వప్న, ఎంపీడీవో నాగమణి, విద్యాశాఖ అధికారి హేమ సుందర్, వెలుగు ఏపీఎం నిర్మల, అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు అర్జీలు తీసుకున్నారు. ప్రతి సోమవారం పూర్తిస్థాయిలో అధికారులు గ్రీవెన్స్ డే కార్యక్రమానికి హాజరు కావడం లేదు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

# అట్టహాసంగా.. సర్వేపల్లి మహానాడు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం చెముడుగుంటలో సోమవారం నిర్వహించిన తెలుగుదేశం మహానాడు పెద్ద పండుగలా సాగింది. నియోజకవర్గం నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై ఉత్సాహం నింపారు. శ్రిడ్స్ కళ్యాణమండపం ప్రాంగణం జనసంద్రంగా మారింది. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి మహానాడు ప్రారంభించారు. అనంతరం పలువురు ప్రముఖులు సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ మహానాడుకు రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, యువ నాయకులు పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, డాక్టర్ జెడ్. శివప్రసాద్, పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, దావా పెంచలరావు, జెన్ని రమణయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సభను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ బలోపేతం, ప్రజల సమస్యలపై దృష్టిసారించడం, యువతను పార్టీలోకి ఆకర్షించడం వంటి అంశాలపై నేతలు చర్చించారు. కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిన ఈ మహానాడు, సర్వేపల్లి నియోజకవర్గంలో పార్టీ పునర్వైభవానికి బీజం వేసిందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీ అజెండా



- ఒక సిద్ధాంతంతో ఎన్‌టీఆర్ స్థాపించిన పార్టీ టీడీపీ
- కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జరుగుతున్న మినీ మహానాడు కార్యక్రమంలో భాగంగా సోమవారం కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నాయకులతో కలిసి మహానాడులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల కాలంలో మృతి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులకు నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మండల టీడీపీ అధ్యక్షులు, నాయకులతో కలిసి పలు తీర్మానలకు ఆమోదం తెలిపారు. కావలి నియోజకవర్గంలో దామవరం విమానాశ్రయం, రామాయపట్నం పార్టు, బీపీసీఎల్ కంపెనీను నిర్మిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అలాగే బిట్రగుంటలో వందే భారత్ సర్వీస్ సెంటర్, మల్టి మోడల్ లాజిస్టిక్ పార్క్, కేంద్రీయ విద్యాలయం కావాలని నాయకులు తీర్మానించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి త్వరలోనే అన్నీ వచ్చేలా ఏర్పాటు చేస్తానన్నారు. కావలి రూలర్ మండలానికి, అల్లూరుకు సంబంధించి రాజుపాలెం నుంచి రామాయపట్నం పోర్టు వరకు అల్లూరు బైపాస్‌తో జువ్వలదిన్నె ఫిషింగా హార్బర్ మీదగా జాతీయ రహదారి 4 లైన్లతో నిర్మాణానికి తీర్మానం చేశారు. కావలి పట్టణ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఉదయగిరి రోడ్డు నుండి జాతీయ రహదారి వరకు పడమర వైపున బైపాస్ నిర్మాణానికి, కావలి పట్టణం తూర్పు, పడమరలను అనుసంధానం చేస్తూ రైల్వే అండర్ పాస్‌లను నిర్మాణం చేయాలని, కావలి పట్టణంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు నిర్మాణం కోరుతూ, మినీ స్టేడియం ఏర్పాటు చేయలవలసినదిగా, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానాలు చేశారు. అలాగే గెలిచిన వెంటనే తుమ్మలపెంట రోడ్డు, చల్లంచర్ల రోడ్డు, దగదర్తి మండలంలో పలు రోడ్లు నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### పుచ్చలపల్లి సుందరయ్య చూపిన మార్గంలో

# పయనించటమే మన ముందున్న కర్తవ్యం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం నెల్లూరు రూరల్ మండలంలోని వెల్లంటి, సౌత్ మోపూరు, ములుమూడి, పొట్టేపాలెం, మాదరాజ గూడూరు, ఆమంచర్ల పంచాయతీ పరిధిలో మట్టెంపాడు, దొంతాలి గ్రామాలలో నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం సీనియర్ నాయకులు పొట్టేపాలెం చంద్రమౌళి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు రూరల్ మండల కార్యదర్శి పి.జనార్ధనలు మాట్లాడుతూ.. భారత దేశంలో వ్యవసాయ సమస్యను మార్క్సిస్టు దృక్కోణంలో విశ్లేషించి విప్లవ పంథాను రూపొందించి, భూ సంస్కరణల ద్వారాసామాజిక ఆర్థిక అసమానతలను తొలగించే మార్గాన్ని చూపేదని, సామాజిక అసమానతలు కుల వివక్ష ఆర్థిక దోపిడీలపై పోరాడాలని మార్గం చూపిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, వీ.వెంకట రమణయ్య, పి.చెంచయ్య పి.సుబ్రహ్మణ్యం, వన్నం రామచంద్రయ్య, బాలు ఆదిశేషయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, పేరత్తూరు నాగరాజు, ఏ.అనిల్, అమీర్ భాష, తుపాకుల వెంకటేశ్వర్లు, గుంజి నాగరాజు, జి.సుధీర్, ఎం.పుల్లయ్య శ్రీపతి దయాకర్, శ్రీపతి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుర్రప్ప స్వామికి సోమవారపు ప్రత్యేక పూజలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు నడుమూరు నుండి వేంచేసి ఉన్న శ్రీ గురప్ప స్వామి శ్రీ అంకాలమ్మ శ్రీ నాగవరపు అమ్మ దేవతలకు సోమవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. గురువారెడ్డి ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామి వారికి అమ్మవార్లకు ప్రత్యేకంగా అభిషేకములు జరిపించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరుకుని స్వామి వారిని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు.

## ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా చూడాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని కలువాయి మండలం, పెరమకొండ గ్రామానికి రూ.75కోట్లు తెలుగు గంగ ప్రాజెక్టు వారు డ్రా చేసి ఇచ్చినట్లు పొదలకూరు మండలం వావింటపర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ నెట్టం వెంకట కృష్ణయ్య తెలిపారు. సోమవారం జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ.. తెలుగు ప్రాజెక్టు కింద మంజూరైన మరో రూ.50కోట్లు డ్రా చేసేదానికి సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. ప్రభుత్వ ధనాన్ని కాజేసేందుకు ఇద్దరు వ్యక్తులు పన్నాగం పన్నుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే వారిద్దరూ కలిసి 35శాతం సుమారు 20కోట్లు డబ్బులు తిన్నారని పేర్కొన్నారు. వీళ్ళు యాక్సిస్ బ్యాంక్లో అకౌంట్ ఓపెన్ చేసి ముందుగా చెక్కులు తీసుకుని వీళ్ళ పర్సంటేజ్ డ్రా చేసుకున్నట్లు చెప్పారు. ఈ తతంగం అంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిందని చెప్పారు. ఒకసారి రూ.50.4కోట్లు, మరోసారి రూ.24కోట్లు ఆర్ అండ్ ఆర్ కింద డ్రా చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఉన్నత అధికారులు స్పందించి నిధులు గోల్ మాల్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నెల్లూరు న్యాయవాద సంఘానికి ఎన్నికలు

- నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

ADVOCATE

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు న్యాయ వాదుల సంఘం కార్యవర్గ ఎన్నికలు జూన్ 20న జరగనున్నట్లు రాష్ట్ర బార్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈనెల 20 మంగళవారం నుండి 26 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మే 27న నామినేషన్ల పరిశీలన కార్యక్రమం జరుగుతుంది. ఈనెల 30న నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం, అనంతరం పోటీ బరిలో అర్హులైన అభ్యర్థుల జాబితాను కూడా అదే రోజు ప్రకటిస్తారు. జూన్ 20 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం 7 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించి ఫలితాలను ప్రకటిస్తారని నెల్లూరు బార్ అసోసియేషన్ ఎన్నికల అధికార వర్గాలు తెలిపాయి. కాగా ఈసారి మూడు ప్రధాన వర్గాలు ఎన్నికలలో తలపడనున్నాయి. ఒక వర్గానికి పులిమి అయ్యపరెడ్డి నక్క నాగరాజు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పదవులకు పోటీలో ఉన్నారు.మరో వర్గానికి వి.ఉపేంద్ర రావు, ఎస్.అంకయ్య అధ్యక్ష కార్యదర్శ పదవులకు పోటీ చేస్తున్నారు. కాగా అనూహ్యంగా తెరపైకి వచ్చిన మూడో వర్గానికి దాసరి రాజేంద్ర ప్రసాద్, సిహెచ్ నవీన్ రెడ్డిలు అధ్యక్ష కార్యదర్శి పదవులకు పోటీ పడుతున్నారు. మిగిలిన కార్యవర్గ పదవులకు కూడా పోటీలో గట్టి అభ్యర్థులు రంగంలో నిలవనున్నారు.

## కోల్పోయిన భూములకు పరిహారం ఇప్పించండి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రాజెక్టు నిర్మాణానికి కోల్పోయిన భూములకు నష్ట పరిహారంతోపాటు ప్యాకేజీ ఉద్యోగాలు కల్పించాలని సొసైటీ సభ్యులు సోమవారం రెవెన్యూ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ స్వప్నకు గ్రీవెన్స్ డే కార్యక్రమంలో వినతిపత్రాన్ని అందజేశారు. భూములు కోల్పోయి సంవత్సరాల గడుస్తున్న నేటికీ న్యాయం జరగలేదని వేడుకున్నారు. రికార్డులు పరిశీలించి తప్పనిసరిగా న్యాయం చేస్తామని తహసిల్దార్ స్వప్న హామీ ఇచ్చినట్లు సభ్యులు తెలియజేశారు.

# గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ

- ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన మద్యం దుకాణదారులు
- నెలవారీ మామూలు మత్తులో అధికారులు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపులో ఉదయం ఐదు గంటల నుండి మొదలై రాత్రి 1:00 వరకు కొనసాగుతున్న మద్యం అమ్మకాలు ప్రభుత్వం అనుమతితో నడిచే వైన్ షాప్‌లో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కొనసాగుతాయి కానీ బెల్ట్ షాపులకు మాత్రం పగలు రాత్రి తేడా లేకుండా 24 గంటలు మద్యం అమ్మకాలు జరుగుతుండడం గమనార్హం వైన్ షాపులు ఉదయం 10 గంటల నుండి మొదలయ్యి రాత్రి 10 గంటల మూసి వేయగా బెల్ట్ షాపుల్లో మాత్రం ఏ అపరాత్రే అర్ధరాత్రి అయినా ఏటీఎం డబ్బులు ఎలా తీసుకుంటామో.. అలాగా బెల్ట్ షాపులో తలుపు తట్టిన క్షణంలో ఏటీఎం లాగా కావలసిన మద్యం లభిస్తుంది. గతంలో ఉన్న షాపుల్లాగా ఉన్నట్లయితే బాగుండేదని ఇప్పుడు ఇళ్ల పక్కనే చిల్లర అంగళ్లలో పెట్టి ఎప్పుడు కావాల్సి ఉంటే అప్పుడు ఇవ్వడం ద్వారా యువత చెడిపోతున్నారని ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు.

## పేరుకే కిరాణా దుకాణం అమ్మేది మాత్రం మద్యం

మండలంలో 30 పంచాయతీ గ్రామాలలోను కొంతమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. దీనికి తోడు వైన్ షాపులో యజమానులు సిండికేట్‌గా ఏర్పడి ఏ షాపు వారు ఏ ఏరియా బెల్ట్ వేయాలి.. ఆ ఏరియాలో కొన్ని కొన్ని ఊర్లకు ఒక షాపు అనే విధంగా నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో ఇల్లా మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నా కానీ.. ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామాలలో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు కారణంగా మద్యం ఏరులై పారుతోందని మద్యం యజమానులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని అయినా ఎవరు పట్టించుకోవట్లేదు అని ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు.

## సంసారంలో మద్యం చిచ్చు

ప్రభుత్వం నిర్ధారించిన ప్రకారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఉంటుంది. కానీ గ్రామాల్లో బెల్ట్ షాపులు పరిస్థితి ఏటీఎంలో అలా కార్డు పెడితే ఇలా డబ్బులు వచ్చినట్టు.. ఎలా ఉంటుందో గ్రామాలలో బెల్ట్ షాపుల్లో ఏ టైంలోనైనా గ్రామాల్లో బెల్ట్ షాపుల దగ్గర మద్యం విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యం కారణంగా పచ్చని సంసారాలలో చిచ్చు పెడుతుందని.. గ్రామాలలో బెల్ట్ షాపు ఇళ్ల మధ్యలోనూ లేక రోడ్ల పక్కన కిరాణా దుకాణాల్లో నిర్వహిస్తుండడంతో ఎప్పుడు పడితే అప్పుడు దొరకడంతో యువకులు పెడదారి పడుతున్నారని, బెల్ట్‌షాపులు గ్రామాలలో లేకుండా ఉన్నట్లయితే కొని కుటుంబాలు గ్రామాలలో కొంతమేర యువత బాగుపడే అవకాశం ఉందని తల్లిదండ్రులు గ్రామాల్లో ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు.

# హనుమాన్ ర్యాలీని అడ్డుకోవడాన్ని ఖండించిన మిడత రమేష్




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** హనుమాన్ ర్యాలీ అడ్డుకోవడం.. మెడలో కాషాయ కండువాలును పట్టి లాగడం పోలీసుల లాఠీచార్జీనీ బీజేపీ నేత మిడతల రమేష్ ఖండించారు. మదనపల్లిలో శనివారం నిర్వహించిన హనుమాన్ ర్యాలీలో హిందూ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేశారు. అవసరం లేకుండా లాటిచార్జి చేసి హిందువుల ర్యాలీనీ అడ్డుకున్నారు. హెల్మెట్లు ధరించి ర్యాలీ నిర్వహించాలనడం దేశ చరిత్రలోనే ఆశ్చర్యకరమైన పోలీసుల నిబంధన. పోలీసులు ఆంక్షలు విధించిన మార్గానికి 3 కిలోమీటర్ల ముందు ర్యాలీని ఆపేసారు. పోలీస్ ఆజ్ఞలను ఉల్లంఘించారని కేసు ఎలా పెట్టారో రాష్ట్ర హోంమంత్రి హిందువులకు జవాబు చెప్పాలని రమేష్ డిమాండ్ చేశారు. మెడలో కాషాయ కండువాలు లాగేసి. మహిళల మీద దురుసుగా ప్రవర్తించడం భక్తులను లాఠీలతో తరుముకుంటూ పోవడం ఎవరో మెప్పుకోసం చేసినట్లు ఉంది. హిందువులు ర్యాలీ ఎలా చేసుకోవాలో పోలీసులే నిర్దేశించడం హిందూ సమాజాన్ని అవమానపర్చడమే.. హనుమాన్ ర్యాలీపై మదనపల్లి పోలీసుల వైఖరి హిందువుల మనోభావాలను దెబ్బతిస్తుంది. ఇటువంటి సంఘటనలు చూస్తుంటే ఈ రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

# 39వ డివిజన్‌లో అధికారులు పర్యటన



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక 39వ వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య ప్రక్రియను సెక్రటరీ, ఇన్స్‌స్పెక్టర్, సూపర్‌వైజర్లతో కలిసి పర్యవేక్షించారు. ఖాళీ స్థలాల్లో ప్రజలు చెత్తను వేయకుండా ఉండేందుకు తగుచర్యలు తీసుకోవాలని సెక్రటరీలకు సూచించారు. 39వ వార్డ్‌లో 5 బ్లాక్ స్పాట్స్ గాను 2 గ్రీన్ స్పాట్స్‌గా మార్చాగా మిగిలిన మూడు కూడా గ్రీన్ స్పాట్స్‌గా మార్చాలని సూచించారు. సైడ్ కాలువలలో పూడికలు రెగ్యులర్‌గా చేయించకపోతే తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రతిరోజు మేస్త్రి, సెక్రటరీ వార్డు మొత్తం తిరిగి ప్రజలతో మాట్లాడుతూ.. వాళ్ళకున్న పారిశుద్ధ్య సమస్యలు వెంటనే పరిష్కరిస్తూ అలాగే కాలువలలో ఉన్న చౌక్ పాయింట్స్‌ని ప్రతిరోజు తీస్తూ ఉండాలని ఆదేశించారు. దోమలవల్ల వచ్చే అనారోగ్య సమస్యల నివారణ కొరకు ఫాగింగ్, స్ప్రేయింగ్ ఆయిల్ బాల్స్ ప్రక్రియ సజావుగా వార్డులో చేస్తున్నారని గమనించి అలాగే కొనసాగించమని సూచించారు. విరిగిపోయిన చెట్టు కొమ్మలను, స్తంభాలకు వేలాడుతున్న కేబుల్ వైర్లను ఎప్పటికప్పుడు తీసివేయించవలసిందిగా ఆదేశించారు.

## నేడు సుబ్బారెడ్డి స్టేడియంలో యోగా



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో దాదాపు 3,000 మందితో ఏర్పాటైన కార్యక్రమాన్ని వర్షం కారణంగా వాయిదా వేసినట్లు యోగా టీం తెలిపారు. సోమవారం నెల్లూరు జిల్లా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. వర్షం కారణంగా వాయిదా అప్పుడేనా యోగా కార్యక్రమం మంగళవారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## విగ్రహ ప్రతిష్టకి హాజరైన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం తాళ్లపాలెం పంచాయితీ రామచంద్రపురం గ్రామంలో ఇటీవల శ్రీ రాజరాజేశ్వరి చంద్రమౌళీశ్వర స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ నూతన విగ్రహ ప్రతిష్టకు సోమవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. కావలి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఎక్కడ కూడా అవాంఛనీయ ఉగ్ర దాడులు జరగకుండా ప్రశాంతంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం ప్రసాదాల్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కావ్య



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం పాతపాలెంకు చెందిన యల్లంగారి తాతయ్య లక్ష్మమ్మ దంపతుల కుమారుడు శివశంకర్ వివాహం సోమవారం పాతపాలెంలో జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, లేల్లపల్లి సుధీర్, అన్నంగి ఆదిశేషయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను కలిసిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు సోమవారం రాష్ట్ర దేవాలయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని నెల్లూరులోని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛన్ని అందించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఏపీఎంగా బాధ్యతలు స్వీకరణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు డిఆర్డిఏ వెలుగు కార్యాలయం ఏపీఎంగా బి.సుధాకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కార్యాలయంలో హెచ్ఆర్ ఏపీఎంగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వింజమూరు ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. గతంలో వింజమూరులో వెలుగు కార్యాలయం నందు ఏరియా కోఆర్డినేటర్‌గా పని చేసిన అనుభవం ఉంది. స్థానిక సిబ్బందితో సమావేశం నిర్వహించి శాఖ పరమైన పలు అంశాలను చర్చించారు. లోకోస్ ప్రొఫైల్, కట్ ఆఫ్ డేటా, ఎస్‌హెచ్‌జి జియో టాకింగ్, నెంబర్ ఫేషియల్ క్యాప్చరింగ్, ఏసీఎల్‌పీ పలు అంశాలను వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీలు లక్ష్మి కుమారి, సునీత, సుశీలమ్మ, విజయమ్మ, ఎల్‌సీసీ సురేష్ ఎఫ్‌పీఓసీసీ ఆదిలక్ష్మి, డేటా ఎంట్రీ సువార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలి : ఎస్పీ







**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 97 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజా సమస్య పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఉమెన్ పిఎస్ డీఎస్పీ చెంచు రామారావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్బీ-2 సీఐ శ్రీనివాసుల్ రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

▶▶ సైదాపురం పరిధికి చెందిన మహిళ, సోషల్ మీడియాలో వచ్చిన యాడ్స్ నమ్మి ఫ్రెండ్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోగా, గుర్తుతెలియని వ్యక్తి పరిచయమై ప్లాట్లు వ్యాపారం చేద్దామని నమ్మించి 6,27,900/- నగదు వేయించుకొని, పత్రాలు అడగగా, మోసం చేశాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.

▶▶ బాలాజీ నగర్ పరిధికి చెందిన వ్యక్తికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున లోనుకు ప్రయత్నిస్తుండగా, హైదరాబాదుకు చెందినటువంటి పోలా కుమార్, చల్లా చంద్రమోహన్ అనే ఇద్దరు పరిచయమై వారికి హాంకాంగ్‌లో ట్రేడింగ్ కంపెనీ వ్యాపారం ఉన్నట్లు చెప్పి, కోటి రూపాయలు పెట్టుబడి పెడితే 500 మిలియన్ డాలర్లు వస్తాయని నమ్మించి, నగదు తీసుకొని, తిరిగి డబ్బులు అడిగితే రౌడీల చేత చంపుతానని బెదిరిస్తున్నట్లు, మోసపోయానని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

▶▶ ఉలవపాడు పరిధికి చెందినటువంటి మహిళను, తన కుమారుడు రమీజు 2024లో చనిపోయాడని, అది ప్రమాదం కేసుగా నమోదు చేశారని, నాకు నా కుమారుని యొక్క స్నేహితుల మీద అనుమానం ఉందని, లోతుగా దర్యాప్తు జరిపి విచారించి న్యాయం చేయాలని కోరారు.

▶▶ బుచ్చి పరిధికి చెందినటువంటి వృద్ధురాలిని, తన కుమారుడు ఐదు సంవత్సరాల క్రితం మరణించినట్లు, ప్రస్తుతం తన మనవడు, కోడలు ఆస్తి కోసం గొడవ పెట్టుకుని కొట్టారని, రక్షణ కల్పించాలని, అదేవిధంగా నెల్లూరు రూరల్ పరిధికి చెందినటువంటి వృద్ధుని తన పెద్ద కొడుకు తన వాటా ఆస్తినంత తీసుకొని పోగా, తను ఉన్నటువంటి ఇంటిని కూడా ఇవ్వాలని వేధిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

# పీడిత ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు జోన్నలగడ్డ వెంకమరాజు అన్నారు. సోమవారం బుచ్చిరెడ్డి పాళెం సీపీఎం పార్టీ కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ జ్యోతి సుందరయ్య బాల్యం నుంచి పేదల కోసం, వారి అభివృద్ధికి కృషి చేసేవారని అన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి కృషి చేసేవారని, వ్యవసాయ కార్మికులు కోసం అనేక పోరాటాలు చేసి వారి కోసం చట్టాలు తెచ్చారన్నారు. అయినా చట్టసభల్లో పేదల, రైతుల, కార్మికుల వాణిని వినిపించారు. ఆయన నిరాడంబర జీవితం మనకి ఆదర్శం



అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు పొతంశెట్టి శ్రీనివాసులు చల్లకొలుసు మల్లికార్జున, షేక్ జానిబాష, షేక్ ఖాదర్ బాషా, పడవల సుబ్రహ్మణ్యం, దత్త శ్రీ కోటయ్య, కొమ్మి శ్రీనివాసులు, సిఐటియు నాయకులు మాల్యాద్రి, రాము, ప్రసాద్, రాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### యూబీఐ రీజనల్ మేనేజర్‌కు

## ప్రధాని చిత్రపటం అందజేత



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 'రీజనల్ మేనేజర్'గా నూతనంగా 'బాధ్యతలు' చేపట్టిన శ్యామ్ ప్రసాద్'ని నెల్లూరు, మాగుంట లేఔట్ లోని 'రీజనల్ కార్యాలయం'లో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి 'బైరి శ్రీనివాస్' సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'స్టాండప్ ఇండియా', 'ముద్రా యోజన' 'పీఎంఈజీపీ' లాంటి పథకాలను అర్హులైన వారికి అందించి, కేంద్ర ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు తోట సుబ్రమణ్యం నాయుడు, చల్లగుండ్ల సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## మినీ మహానాడు కార్యక్రమం



## ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం

*(మొదటి పేజీ తరువాయి)*

32 వేల కోట్లు ప్రభుత్వానికి ఖర్చు అవుతోందని తెలిపారు. నిబంధనల ప్రకారం అనర్హుల కార్డులు మాత్రమే తొలగిస్తారని, ఆందోళన చెందాన్న అవసరం లేదన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలియజేశారు. పార్కులు, పాఠశాలల పనులు పది రోజుల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లను మంత్రి నారాయణ ఆదేశించారు. సిటీలో మిగి ఉన్న డ్రైన్ల పనులు త్వరలో ప్రారంభించమని అధికారులను ఆదేశించారు. సమీక్షలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, టీడీపీ డివిజన్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అండ

- సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో స్థాపించిన పార్టీ తెలుగుదేశం
- దేశానికి సంక్షేమం పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్
- దేశానికి అభివృద్ధి అంటే ఏంటో చూపించిన నేత ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అండ కార్యకర్తలు ఏ స్థాయిలో ఉన్న వారిని విస్మరించేది లేదని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. కందుకూరు పట్టణంలోని తిరుమల కళ్యాణ మండపంలో సోమవారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గం స్థాయిలో మినీ మహానాడు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీలో వివిధ కారణాలతో చనిపోయిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రద్ధాంజలి ఘటించారు. ఇటీవల పెహల్గాం ఉగ్రవాదులు దాడులలో చనిపోయిన వారికి, పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో అమరవీరులైన సైనికులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీడీపీ ఆవిర్భవించి 43 ఏళ్లు అయిందని, అందులో 23 సంవత్సరాలు అధికారంలో ఉన్నామంటే దాని వెనుక కార్యకర్తల కృషి మరువలేనిదని ఎమ్మెల్యే తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో తనను ఎమ్మెల్యేగా గెలిపించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి, తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కృషి చేస్తానని అదేవిధంగా 2029 సంవత్సరం లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయటమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలతో రికార్డు సృష్టించామన్నారు.. కార్యకర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కృషి చేస్తుందని, కార్యకర్తల కోసం ప్రమాద బీమా రెండు లక్షల నుంచి ఐదు లక్షల పెంచిన ఘనత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని తెలిపారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలలోనే అధికారం లోకి వచ్చి తెలుగు వారి సత్తా ఏంటో ఢిల్లీకి చూపించామన్నారు. 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు చూసామని ఎన్నో సంక్షోభాలు చూసామని ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన జెండా దించకుండా పార్టీకి కాపు కాసింది పార్టీ కార్యకర్తలని ఎమ్మెల్యే గారు తెలిపారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్‌ని అన్నారు. అదే దేశానికి అభివృద్ధి అంటే ఏంటో చూపించింది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని చెప్పారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్ అయితే తెలుగువారిని ప్రపంచ పటంలో పెట్టింది పార్టీ అధినేత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ముందుగా కందుకూరు నియోజకవర్గం లోని 7 ప్రధాన సమస్యలతో తీర్మానాలను ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదించిన తీర్మానాలను కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించి ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడులో తీర్మానాలను ప్రవేశపెట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య జనిగర్ల నాగరాజు మాదాల లక్ష్మీనరసింహం, రాచగర్ల సుబ్బారావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు కంద్రా మాల్యాద్రి, పిడికిడి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు ఉన్నం వీరాస్వామి, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, నాదెళ్ల వెంకట రమణయ్య, గొట్టిపాటి హరికృష్ణ, కూనం నరేంద్ర, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీనివాసరావు నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు కందుకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, మండల మహిళా అధ్యక్షురాలు మన్నం శైలజ, మహిళా నాయకులు అల్లం సుమతి మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





















# అర్జీలకు భాధ్యతతో కూడిన పరిష్కారం అందించాలి

**జిల్లా కలెక్టర్ ఆనంద్**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించే అర్జీలకు భాధ్యతతో కూడిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు తెలిపారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్ రావు, డీపీఓ శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సీఈఓ విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేకపోతే సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 385 అర్జీలు**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 385 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 170, మున్సిపల్‌శాఖకు సంబంధించి 30, సర్వేకు 32, పంచాయతీరాజ్‌శాఖకు 23, పోలీసుశాఖకు 49, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 17అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పూడిక తీత పనులను క్రమం తప్పకుండా చేపట్టండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17వ డివిజన్ చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని కొన్ని భవనాలకు కొలతలు వేయించి అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేశారు. రీ సర్వే ద్వారా ఆస్తి పన్నుల సవరణలు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని, కొలతలకు, పన్ను డిమాండ్‌కు మధ్య వ్యత్యాసం ఉండకూడదని సూచించారు. రోడ్లను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలను చేపట్టవద్దని అనధికార నిర్మాణాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని కమిషనర్ నందన్ హెచ్చరించారు.

# దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని ఖండించిన వైసీపీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఫైన్ హాస్పిటల్లో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న తిరుపతికి చెందిన దళిత విద్యార్థి జేమ్స్‌ను జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి సోమవారం ఉదయం పరామర్శించారు. అనంతరం నెల్లూరు వీఆర్సి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి జేమ్స్ పై దాడిని వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేశారు. వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత రెడ్డిలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. జేమ్స్‌పై దాడిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అత్యంత పాశవికంగా దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడి జరిగిందని ఇది ఒక అమానుష చర్య అన్నారు. దాడుల సంస్కృతి మంచిది కాదని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ప్రజలకు ప్రభుత్వం భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ 11 నెలల పాలనలో ప్రజలపై దాడులు దౌర్జన్యాలే తప్ప అభివృద్ధి, సంక్షేమం చేసింది శూన్యం అన్నారు. ప్రజలు అభద్రతాభావంలో భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఇలాంటి దాడులు పునరావృతమైతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి ఉద్యమ బాట పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

# ప్రసన్నాంజనేయ సన్నిధిలో ఎమ్మెల్యే ఇంటూరి

● **ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** బాపట్ల జిల్లా అద్దంకి మండలం శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం వద్ద నూతన ధ్వజస్తంభం, ఆలయ కలిశ పునఃప్రతిష్ట, మహా కుంభాభిషేకం కార్యక్రమాలలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ, ఆలయ వేద పండితులు ఇంటూరి దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన పీఠాధిపతుల వద్ద ఇంటూరి కుటుంబం ప్రత్యేక ఆశీర్వచనాలు తీసుకున్నారు. శింగరకొండ జరుగుతున్న దైవంఠిత కార్యక్రమాలలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పలువురు పాల్గొన్నారు.

# నెల్లూరు సిటీ వైసీపీలో బారీగా చేరికలు

- టీడీపీ, జనసేనల నుండి వైసీపీలో చేరిన 100 కుటుంబాలు
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే.. ప్రజలకు సముచిత న్యాయం
- విశ్వాసం వ్యక్తం చేసిన పార్టీలో చేరిన కార్యకర్తలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ వైసీపీ జిల్లా కార్యాలయంలో మైనారిటీ విభాగం అధ్యక్షులు, 48 డివిజన్ ఇన్‌చార్జ్ షేక్ సిద్దిక్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన పార్టీల నుంచి 100 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పర్వతరెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. సిద్దిక్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేనలను వీడి 100 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. ఈ కార్య క్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా, వైసీపీ నాయకులు రఫీ భాయ్, జిల్లా యక్టివిటీ సెక్రటరీ జహీద్, వైసీపీ సీనియర్ నాయకులు ఖజానా వెంకట శేషయ్య ఆచారి, బెల్లంకొండ వాణి, ముని కృష్ణ, మున్నా, సాబీర్, రబ్బు, ఇంతియాజ్, నాయబ్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి పరిష్కారాలను అందించండి



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారుల నుంచి అందుకున్న సమస్యలకు నిర్దేశించిన సమయంలోపే పరిష్కారం అందించాలని నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు కార్యక్రమంలో పాల్గొని అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. విభాగాల వారీగా టిడ్కో-20, ఆపాస్-4, ఇంజనీరింగ్-7, టౌన్ ప్లానింగ్-11, రెవెన్యూ-8, పెన్షన్-2, బిల్స్-4, పబ్లిక్ హెల్త్-2, మొత్తం-58 ఫిర్యాదులను అందుకున్నారు.